విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

27 నుంచి మునిసిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - ఏలూరు: రాష్ట్రంలో వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీలలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్, పర్మనెంట్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల స్కూల్ స్లీపర్ల డ్రైవర్ల పార్క్ వర్కర్ల టాయిలెట్ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి ఈనెల 27 తర్వాత సమ్మెలోకి వెళ్తామని మంగళవారం నాడు ఏలూరు కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ బాపిరాజుకు ఏఐటీయూసీ నాయకులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సమ్మె నోటీసు ఇచ్చారు. ముందుగా కార్పొరేషన్ కార్యాలయం మెయిన్ గేటు వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు కార్మికులు కొంతసేపు నిరసన కార్యక్రమం చేపట్టి అసిస్టెంట్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్ సీనియర్ ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే విగ్నేష్ భజం శ్రీ శ్రీనివాసరావు ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ఏలూరు ఏరియా ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు కే కృష్ణమాచార్యులు ఏ అప్పలరాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ కు ముఖ్యంగా ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి ఇచ్చిన హామీని తక్షణ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆప్కాస్‌లో ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని పర్మినెంట్ చేసే వరకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో పనిచేస్తూ మరణించిన మున్సిపల్ కార్మికులకు ఇస్తారన్న రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27 తర్వాత సమ్మెలోకి వెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ లగాడ శివకుమార్, ఎస్ఎం వి సుబ్బారావు, దొడ్డి గర్ల నాగబాబు, మాడుగుల జగదీష్,బంగారు మధు, పేడారి వంశీ, అంతరాజ్ లీలా ప్రసాద్, గోవాడ మల్లేశ్వరరావు, దుర్గాప్రసాద్, దుర్గ, బంగారు దుర్గాప్రసాద్, పి వంశీ, బంగారు రాజు, తంగెళ్ళ ఉమా, బంగారు రమణమ్మ, ధనియాల పద్మావతి, కసింకోట మల్లమ్మ, కిలారి వెంకన్నబాబు, గంటా జానకిరామ్ పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేయాలి

– ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు

విశాలాంధ్ర పెంటపాడు: జగనన్న కాలనీ గృహ లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పరిమెళ్ల గ్రామానికి చెందిన జగనన్న లేఅవుట్లలో 72 మందికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందన్నారు.56 మంది వ్యక్తిగతంగా ఇళ్లను నిర్మించుకుంటున్నారని, వీరిలో 16 మంది లబ్ధిదారులు ఆర్థికస్తోమత లేకపోవడంతో పరిమెళ్ల గ్రామ సర్పంచ్ గొర్రెల కోటేశ్వరరావు, గ్రామ సచివాలయం అసిస్టెంట్ ఇంజనీర్ రూపేష్ చొరవతో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం గ్రామమునకు చెందిన కాంట్రాక్టర్ సంసాని ఈశ్వర్ ను తీసుకువచ్చి ఈ 16 మందికి ఇళ్లు నిర్మించడానికి ఒక్కొక్కరి వద్ద నుండి ప్రభుత్వం వారు ఇచ్చే ఇంటి రుణం రూ.1 లక్ష80వేలు, లబ్ధిదారులు వ్యక్తిగతంగా ఒక్కొక్కరు రూ.1 లక్ష 30వేలు, మొత్తం కలిపి రూ.3 లక్షల10వేలు, ఇస్తే ఈ సొమ్ము కాక లబ్ధిదారుడు ఒక్క పైసా కూడా కాంట్రాక్ట్ దారుణకి కట్టే అవసరత లేకుండా కాంట్రాక్టు దారుడైన ఎస్.ఈశ్వర్ పూర్తిగా ఇల్లు నిర్మించి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారన్నారు. లబ్ధిదారులు నగదు చెల్లించి సంవత్సరం అయినప్పటికి ఇళ్ళ నిర్మాణం పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కొక్క లబ్ధిదారుని వద్దనుండి రూ.5వేలు నుండి రూ.40 వేలు తీసుకుని సంవత్సరం గడిచినప్పటికీ ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. కొంతమందికి నేలబారు బీములు, కొందరికి పిల్లర్ల కొరకు గోతులు తీసి వదిలేశారని, ఈ విషయమై సర్పంచ్ కోటేశ్వరరావు ని కలవగా అసిస్టెంట్ ఇంజనీర్ రూపేష్ ని పిలిపించి మాట్లాడదామని చెప్పారన్నారు. ఈ విషయం పై తహసీల్దార్ జి. శేషగిరి వారికి వినతి పత్రం అందజేశారు. తహసీల్దారు వారితో పాటు హౌసింగ్ ఏఈ రాజేంద్ర, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ లు ఉన్నారు.సత్వరమే లబ్ధిదారులకు తగిన న్యాయం చేయాలని లక్ష్మణరావు కోరారు.ఈ ధర్నాలో గండికోట కుమారి,గండికోట బుల్లెమ్మ, జి.వీరమ్మ,జి.గొల్లమ్మ, నక్క నాగమణి, గండికోట మార్త, ఎన్.వెంకమ్మ,జి.సత్యవేణి, యజ్జల ముత్యాలు, నక్క వెంకటేశ్వరరావు, నక్క యాకోబు,జి.గణేష్,తాడిపాటి శ్రీను,జి.గంగ,జి.యాకోబు,నక్క వినాయకుడు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో దోమలను నిర్మూలించవచ్చు

– డాక్టర్ సంతోష్

విశాలాంధ్ర - గణపవరం: సమిష్టి కృషితో దోమలను నిర్మూలించవచ్చని గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.సంతోష్ నాయుడు అన్నారు. మంగళవారం ఆశ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మూలిద్దామని తెలిపారు. ప్రతి ఇంటివద్ద నెలకొని ఉన్న అపరిశుభ్ర వాతావరణం వలన వచ్చే అనారోగ్య పరిస్థితులపై ప్రజలకు అవగాహన కనిపించాలని వారిని చైతన్య వంతులగా చేయాలని పిలుపును ఇచ్చారు. వారానికి ఒక రోజు డ్రై డే పాటించడం ద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ జె విల్సన్ బాబు, గ్రామ ఆరోగ్య కార్యదర్శులు, ఆరోగ్య సహాయకులు ఎం ఎస్ యోహాన్, ఎన్ నల్లయ్య, ఏ కృష్ణ, జి శ్రీను, ఆశాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు రూ.26వేల వేతనం ఇవ్వాలి

– ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవాధ్యక్షులు టీవీఎస్ రాజు

విశాలాంధ్ర కామవరపుకోట: సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తమకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా గౌరవాధ్యక్షులు టీవీఎస్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం కామవరపుకోటలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా ఈ ధర్నాలో పాల్గొన్న టీవీఎస్ రాజు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. రూ.5 లక్షల గ్రాట్యూటీ తరువాత ఇవ్వాలని, సర్వీస్‌లో ఉన్న అంగన్వాడి వర్కర్ కు ఇచ్చే జీవితంలో సగభాగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. అంగన్వాడి వర్కర్స్ తమ హక్కులు సాధించుకునే పోరాటంలో ఏఐటియుసి పూర్తిగా మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, జనసేన చింతల పూడి నియోజకవర్గ ఇన్చార్జ్ మేక ఈశ్వరయ్య, ప్రసంగించారు. ఈ ధర్నాలో జనసేన నాయకులు బొబ్బిలి వీరబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ నజీర్, అంగన్వాడి వర్కర్ సీనియర్ నేత సుభాషిని, అంగన్వాడి వర్కర్స్ బి శాంత కుమారి, వి భాగ్యలక్ష్మి, మంగతాయారు, సువర్ణ, సిరిగినేటి జగదీశ్వరి పాల్గొన్నారు.

అంగన్‌వాడీల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ముదినేపల్లి

గణపవరం

లింగపాలెం

విశాలాంధ్ర - ముదినేపల్లి : అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌వి డి ప్రసాద్ డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈనెల 12 నుండి సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయం సమీపంలో నిరవధిక సమ్మె నిర్వహించారు. సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడిల న్యాయమైన కోర్కెలను అమలు చేయకుండా ఆర్థికంగా అణచి వేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను 5 లక్షలకు పెంచి వేతనంలో సగం పింఛనుగా ఇవ్వాలన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ప్రీ స్కూలును బలోపేతం చేయాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, సర్వీసును 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం నాయకులు కొడాలి వినోద్, వీరమల్లు నరసింహారావు, యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి జే గోపి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ, ముఖ్య ప్రతినిధులు పి మణి, ఎస్ అరుణ, బి.పద్మ, జి రిబ్కా తోపాటు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

విశాలాంధ్ర - గణపవరం : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్. సిఐటియు అనుబంధ సంఘం ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం గణపవరంలో అంగన్వాడి వర్కర్స్ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన సమ్మె కొనసాగించారు. అంగన్వాడి జిల్లా నాయకులు మహమ్మద్ హసీనా బేగం అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రభుత్వం కంటే అదనపు వేతనాలు ఇస్తానని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని. ఐ.సి.డి.ఎస్ బడ్జెట్‌ను పెంచాలని మినీ వర్కర్స్ కు ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా ప్రజాసంఘాల కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించారు. బి.రామకోటి, జె జయలక్ష్మి, వెంకటలక్ష్మి, కెవి మహాలక్ష్మి ఎస్ లక్ష్మి, సిఐటియు నాయకులు ఎం పెంటారావు తదితరులు అంగనవాడి వర్కర్లు పాల్గొన్నారు.

మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాలు

విశాలాంధ్ర - లింగపాలెం : అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. కోలాహలంగా ఉండే ఈ కేంద్రాలలో పనిచేస్తున్న కార్యకర్తలు, సహాయ కులు నిరవధిక సమ్మెకు దిగటంతో లింగపాలెం మండలంలో అంగన్‌వాడీ కార్యాలయాలు తెరుచుకోలేదు. వీటిలో పనిచేస్తున్న కార్యకర్తలు, సహాయకులు మండల కేంద్రమైన లింగపాలెంలో నిరవధిక సమ్మెకు దిగారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. వేతనాలు పెంచటంతో పాటు పలు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుందని ఆరోపించారు. కార్య క్రమానికి ఎఐటియుసి నాయకులు బి.జె.ఎన్. కుమారి, ఈశ్వరి నాయకత్వం వహించారు.

గ్రామీణ తంతి తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

– ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు

విశాలాంధ్ర తణుకు: గ్రామీణ తంతి తపాలా ఉద్యోగుల న్యాయమైన సమ స్యలు పరిష్కరించి సమ్మె విరమింప చేయాలని ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు కోరారు. సమస్యలు పరిష్కారం కోరుతూ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మంగళవారం ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యుడు బొద్దాని నాగరాజుతో కలిసి తణుకు హెడ్ పోస్టాఫీసు వద్ద సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. మాట్లాడుతూ గ్రామీణ తంతి తపాలా ఉద్యోగులకు 8 గంటల పని విధానం అమలులోకి తేవాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని,కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని,ఏడవ వేతన కమిటీ సిఫార్సులను అమలు చేసి కనీసవేతనాలు వర్తించేయాలని, పనిభారం తగ్గించాలని కోరారు. సుదీర్ఘ కాలంగా పరిష్కారానికి నోచుకోకుండా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రామీణ తంతి తపాలా ఉద్యోగుల న్యాయమైన సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి పరిష్కారం చూపాలని భీమారావు, నాగరాజు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ భవనాల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

– జడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్

విశాలాంధ్ర ఏలూరు: ప్రభుత్వ భవనాల నిర్మాణంలో నాణ్యత పాటించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఏలూరు నందు అభివృద్ధి కార్యక్రమాల పై జరిగిన సమీక్ష సమావేశము నందు జిల్లా ప్రజా పరిషత్ ఛైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొన్నారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పనులు పూర్తి అయిన వెంటనే రికార్డు చేసి బిల్లులు సకాలంలో చెల్లించుటకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్.పి సి.ఈ.ఓ కే ఎస్ ఎస్ సుబ్బారావు మాట్లాడుతూ 15 వ ఆర్థిక సంఘం నిధులు పి ఎఫ్ ఎం ఎస్ ద్వారా చెల్లించవలసిన బిల్లులు రాబోయే 2 రోజుల్లో ఆన్ లైన్ లో అప్లోడ్ చెయ్యాలని పెండింగ్ బిల్లులు ఎవరివద్ద నైన వుంటే తక్షణమే రేపటి ఉదయమే జిల్లా పరిషత్ కార్యాలయమునకు పంపవలసినదిగా సంబందిత ఇంజినీరింగ్ అధికారులను కోరారు. ఏలూరు జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షులు గంటా ప్రసాద్రావు, పంచాయతీరాజ్ యస్.ఇ. కేధారేశ్వ రరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఇ ఎన్ వి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని కొయ్యల గూడెం ప్రకాశం డిగ్రీ కళాశాల వద్ద తహసీల్దార్ పి. నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి తాసిల్దార్ నాగమణి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వద్ద నుండి విద్యార్థులతో బయలుదేరి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మణి దివ్య, వీఆర్వో మోహన్ రావు, వీఆర్ఏ జ్యోతి, వెల్ఫేర్ అసిస్టెంట్.రాజు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్టిస్టిటిక్ సోలో ట్రెడిషనల్ యోగాలో మొదటి స్థానం సాధించిన విద్యార్థిని

విశాలాంధ్ర - తణుకు: అర్టిస్టిటిక్ సోలో ట్రెడిషనల్ యోగాలో స్థానిక ఎస్‌కె ఎస్‌డి మహిళా కళాశాల విద్యా ర్థిని కె.కార్తీక ఉషశ్రీ దుర్గ మొదటి స్థానం సాధించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో ఈనెల 9 నుండి 11 తేదీలలో యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జరిగిన అర్టిస్టిటిక్ సోలో ట్రెడిషనల్ యోగా కార్యక్రమంలో స్థానిక ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీఏ చదువుతున్న కె.కార్తీక ఉషశ్రీ దుర్గ పాల్గొని అత్యధిక ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ వి సత్యనారా యణరెడ్డి తెలిపారు. కళాశాల వ్యవస్థాపక సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి, యోగా అధ్యా పకులు జి. అబ్బులు చౌదరి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల విద్యార్థినులు తదితరులు కార్తీక ఉషశ్రీ దుర్గ ను అభినందించారు.

భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర నరసాపురం: ప్రజల ఆస్తులకు బద్రత లేని భూ హక్కు చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నరసాపురం బార్ అసోసి యేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, ఐ ఏ ఎల్ నాయకులు అన్నారు. మంగళవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. దానయ్య నాయుడు, నెక్కంటి క్రాంతి కుమార్ మాట్లాడుతూ కోర్టు కు వెళ్లే అవకాశం లేకుండా, భూమి మీద హక్కులు లేకుండా భూ హక్కు చట్టం రూపొందించారు అని విమర్శించారు. ఆర్ కె బాబ్జీ, పోలిశెట్టి బాబ్జీ,కొప్పినీడి పద్మజ, పురెళ్ల శ్రీనివాస్, దేవ రంజిత్ పోలిశెట్టి రఘురాం , పుల్లాజి, టి వి ఆర్,నారిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాలనీలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు

– రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పేదల గృహాలను నిర్మించే జగనన్న కాలనీలకు పూర్తిస్థాయిలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో మంగళవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా రూ.1 కోటి 95 లక్షల తో వేంద్ర కాలువ వెంబడి విస్సాకోడేరు వంతెన వద్ద నుండి జగనన్న కాలనీ పైపులు చెరువు వరకు నిర్మించే బీటీ రోడ్ కు, రూ.9 లక్షలతో నిర్మించే మారుతి నగర్ ఎంట్రెన్స్ నుండి రజకులు కమ్యూనిటీ హాల్ వరకు సీసీ డ్రైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో 12 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించడంతోపాటుగా మొదటి విడత గృహ నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందన్నారు. విస్సా కోడేరు జగనన్న కాలనీలో సుమారుగా 4,400 మంది పేదలకు ఇళ్ల స్థలాలను సుమారుగా 126 ఎకరాలలో కేటాయించడం జరిగిందన్నారు. మొదటి విడతగా 2 వేల మందికి పైగానే పేదలు గృహ నిర్మాణాలు ప్రారంభించారని, రూ.1 కోటి 95 లక్షల నిధులతో బీటీ రోడ్డు ను నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భీమవరం పట్టణంలో సీసీ డ్రైన్లను నిర్మించడంతోపాటుగా ఎప్పటికప్పుడు డ్రైన్‌లలో సిల్టు తీసే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎంఇ త్రినాధరావు పాల్గొన్నారు.

పుస్తకాలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యల గూడెం : పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను గ్రంథాలయ సంస్థ వారు సరఫరా చేసినట్లు స్థానిక శాఖ గ్రంథాలయ పాలకురాలు యు. రాముడు తెలిపారు. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యే వారు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలను చదువుకోవచ్చు అని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాముడు పేర్కొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిషత్తు

విశాలాంధ్ర - కైకలూరు : మండలం లోని రాచపట్నం, వరహాపట్నంలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు,క్లస్టర్ -5 పోలవరపు లక్ష్మీరాణి ఆధ్వర్యంలో తెలుగు దేశం - జనసేన పార్టీ పర్యవేక్షణలో 2024లో తెలుగుదేశం పార్టీ- జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరే పథకాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు,జిల్లా టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు వాసుపల్లి సతీష్ ఖన్నా ,వరహాపట్నం గ్రామ టిడిపి అధ్యక్షులు పళ్ళెం తాతారావు, వాసు,గడిదేశి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

గ్రామ చరిత్రపై విశ్లేషణాత్మక ప్రదర్శన

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం గ్రామ స్వరూపం, ఈ గ్రామంలో ప్రజల జీవన విధానం, ప్రజలు చేస్తున్న వృత్తులు, గ్రామంలో ఉన్న సదుపాయాలు, వ్యవసాయ విధానంపై అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు వారి ప్రణాళికలో భాగంగా మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. ఎన్ఎస్ వ్యవసాయకళాశాల మార్కాపురంలో చదువుతున్న మణికంఠ, దిల్‌సాగర్, బాషా, భానుప్రసాద్, హరికృష్ణ విద్యార్థులు కొన్ని రోజులుగా తెలుసుకుని దానికి సంబంధించి వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో గ్రామ స్వరూపాన్ని చిత్రీకరించి ప్రజలకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ శాఖాధికారి కోటగిరి మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనను వ్యవసాయ శాస్త్రవేత్తలు ఫణికుమార్, సుజాత, చాముండేశ్వరి, తహశీల్దార్ మురళీకృష్ణ పరిశీలించారు. విశ్లేషణాత్మకంగా రూపొందించిన గ్రామ చరిత్రను, వ్యవసాయ విధానాలను ప్రదర్శించిన విద్యార్థులను వీరు అభినందించారు. ప్రజలు ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

– ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర ఏలూరు: అంగన్వాడి కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐటీ యూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు బండి వెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా జగన్ తాను అధికారంలోకి వస్తే అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రాయితీలు కల్పిస్తానని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఎఫ్ ఆర్ఎస్ యాప్‌ల పేరుతో పనిభారం పెంచారన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. అంగన్వాడి వర్కర్స్ తమ సమస్యలు పరిష్కారం కోసం చేసే పోరాటంలో ఏఐటీయూసీ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు.

నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్‌వాడీ వర్కర్స్

విశాలాంధ్ర - వేలేరుపాడు : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం వెలేరుపాడు అంబేద్కర్ సెంటర్‌లో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డితో అంగన్వాడీల చర్చలు విఫలమయ్యాయన్నారు. ఆర్థిక అంశాలు మినహా మిగిలిన స్వల్ప విషయాలను పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సరైన విధానం కాదన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీలకి ఇచ్చిన హామీలను గద్దెనెక్కాక మరిచిపోయారని విమర్శించారు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. యాప్ ల పేరిట ఇబ్బంది పెడుతున్నారన్నారు. సుప్రీంకోర్టు నిర్ణయించిన గ్రాట్యుటీని అమలు చేయడం లేదన్నారు. మినిసెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చలేదన్నారు. మొబైల్స్ పనిచేయకపోయినా పేస్ యాప్ వేయాలని వేధింపులకు గురి చేస్తున్నారు. ఆ నేపథ్యంలో అంగన్వాడీలు సమ్మెకు సన్నద్ధం అయ్యారన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారాయ్య, సిఐటియు జిల్లా నాయకులు మడివి దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు కౌలురి సైదా, చందా రమాదేవి, పి. రామ, కె.వెంకటలక్ష్మి ఎస్. లత, కె. నాయోమి, పి. చద్రకాంత, సుశీల పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కార్య కర్తలకు తెదేపా సహాయ సహ కారాలు అందిం చడంలో అగ్ర భాగాన ఉంటు oదని తెదేపా కొయ్యల గూడెం పట్టణ అధ్య క్షుడు జేష్ట. రామ కృష్ణారావు భరోసా కల్పించారు. మండల ంలో గవరవరం గ్రామానికి చెందిన" లక్ష్మీ గణపతి మహేంద్ర" మేదర సంఘ సభ్యులకు రూ.18 వేల విలువగల బీరువా, టిప్ టాప్ పందిరి, టేబుల్ ను, రామకృష్ణారావు ఆర్థిక సహాయంతో మేదర సంఘానికి అందజేశారు. రామకృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరఫున తమకు ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బలుసు నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకటరావు, బెల్లని శ్రీనివాస్, కుమార్, పెండ్యాల రమాదేవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, కొత్త రమ, ఝాన్సీ, మేదర సంఘ అధ్యక్షులు పాతకోట మహేశ్వరరావు, పిల్లి మంగారావు, జొరిగే మోహనరావు, అంకం దుర్గారావు పాల్గొన్నారు.

తుపాను ప్రభావాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలి

-ఏఐకేఎస్

విశాలాంధ్ర-నూజివీడు : తుఫాను ప్రభావంతో రైతాంగం అతలాకుతలం అయ్యిందని దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో గుర్తించి అర్హులయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) నూజివీడు నియోజకవర్గ మహాసభ డిమాండు చేసింది. మంగళవారం నియోజకవర్గ రైతు సంఘం మహాసభ నూజివీడు సిపిఐ కార్యాలయం అమర్‌భవన్‌లో పెనుమత్స కృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఓ ప్రక్క కరువు మరో ప్రక్క తుఫాను ప్రభావంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కరువు,తుఫాను నష్టాలను అంచనా వేయడంలో విఫలమవడంతో పాటు వాస్తవ రిపోర్టులు కేంద్రానికి పంపడంలో విఫలమయ్యిందన్నారు.ప్రభుత్వ పెద్దలు కష్టాలలో వున్న రైతులను మభ్యపెట్టే పనులు చేస్తున్నారని విమర్శించారు. తుఫాను నష్టాలపై ప్రభుత్వాల మెడలు వంచడానికి ఈ నెల 14వ తేదీన అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.కౌలు రైతు సంఘం ప్రధన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని అటు వంటి ప్రభుతత్వాలకు ప్రజలను పాలించే అర్హతలేదన్నారు.నకిలీ విత్తనాలు రైతులపై తీవ్ర నష్టాలను మోపుతున్నా పాలకులు వాటిని నిలువరించడంలో విఫలమయ్యారన్నారు. ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొని వున్న తుఫాను పరిస్థితులను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండు చేశారు.తుఫాను హెచ్చరికలు వస్తున్నా రైతును ఆదుకోవడంలో విఫలమయ్యారన్నారు.రైతుకు పంట రుణమాఫీ చేయాలని,పెట్టుబడి సాయం చేయాలని డిమాండు చేశారు.రైతుల ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వ పెద్దలున్నారన్నారు. మెట్ట ప్రాంతంలో కరువుతో లోతట్టుతో తుఫాన్‌లతో రైతులు పంటలు నష్టపోయారన్నారు. రైతు సంఘం సీనియర్ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో రాష్ట్ర రైతాంగం అతలాకుతలం అయ్యిందని రైతాంగానికి చేయూతనివ్వడానికి ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు.రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతులు ఐఖ్యపోరాటాలకు సిద్ధంగా వుండాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకటరామారావు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు ,నియోజకర్గ రైతు సంఘం అధ్యక్షులు రాయంకుల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PATCHAMATLA VENKATA SURYA NARAYANA RAJU, S/o. Rama krishnam raju, Resident of H. No. 7-2-32/2, Narasayya Agraharam Bhimavaram(m), West godavai disrict, A. P. I have changed my name from PATSAMATLA SURYA NARAYANA RAJU(Old name) To **PATCHAMATLA VENKATA SURYA NARAYANA RAJU** (New name) Henceforth i am being called as **PATCHAMATLA VENKATA SURYA NARAYANA RAJU** (New name) for all practical purposes.

CHANGE OF NAME

I, BHUPATHIRAJU SITA RAMANJANEYA RAJU, S/o Bhupathiraju Narasimharaju, Resident of D. No. 1-46, Main road, near kalava, Kolamaru village, Undi (m), West godavai disrict, A. P-534199. I have changed my name from SITA RAMANJANEYA RAJU ALLIAS RAMBABU BHUPATHIRAJU (Old name) To **BHUPATHIRAJU SITA RAMANJANEYA RAJU** (New name) Henceforth i am being called as **BHUPATHIRAJU SITA RAMANJANEYA RAJU**(New name) for all practical purposes.

మహిళలపై దాడులు నియంత్రించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాల దేవి పేర్కొన్నారు. ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా, మహారాష్ట్రలో కంటే ఎక్కువగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ నేరాలు చోటుచేసుకున్నాయన్నారు. ఐపీసీలోని సెక్షన్ 509 కిందకు వచ్చే ఈ తరహా నేరాలు గతేడాది దేశవ్యాప్తంగా 8,972 నమోదు కాగా. వాటిలో 3,145 (35.05 శాతం) ఏపీలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని,జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం కాగా, ఏపీలో ఏకంగా 11.9 శాతంగా ఉందన్నారు. అంతేకాదు వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగాయని, ఆర్థిక, సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. హత్యాయత్నాలు, అపహరణలు పెరిగాయన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, కొత్త రమ,గౌరీ, పద్మ, పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలు

విశాలాంధ్ర - లింగపాలెం : జగనన్న పాల వెల్లువలో అమూల్‌కు పాలు విక్రయించే పాడి రైతులకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుంచి రుణాలు అందిస్తున్నామని లింగపాలెం పశు వైద్యాధికారి బి.మహేష్ తెలిపారు. మండలంలో అమూల్‌కు వెయ్యి లీటర్లు పాలు సరఫరా జరుగుతుందని, దీనిని మరింత పెంచే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాడి రైతులను ప్రోత్సహించేందుకు పలు సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. గేదెలను పెంచే వారికి రూ. 30 వేలు చొప్పున వీటిని కొనుగోలు చేసేందుకు రూ. లక్ష చొప్పున రుణాలు ఇస్తున్నట్టు తెలిపారు. అర్హులైన వారందరికీ రుణాలు ఇస్తామని అన్నారు. రుణాలు కావాల్సిన లబ్ధిదారులు8688059880 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. పాల దిగుబడులను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాటు పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి

విశాలాంధ్ర భీమవరం: భీమవరంలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లు వేగవంతం చెయ్యాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికార్లను ఆదేశిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భీమ వరం పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్ లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఔట్ లో స్థభా వేదిక, పురపాలక సంఘం ప్రక్కన లూథరన్ హైస్కూలు గ్రౌండులో హెలిప్యాడ్ ను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంభందిత అధికారులతో కలసి పరిశీలించారు. సభాస్థలి, హెలిప్యాడ్ సంబంధించిన మ్యాప్ లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జిల్లా జాయింటు కలెక్టరు జారీ చేశారు. జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సభావేదిక, హెలిప్యాడ్ స్థలాల్లో ఇంకా మిగిలి ఉన్న వర్షపు నీటిని తొడించి, నేల చదును చేయాలన్నారు. హెలిప్యాడ్ గ్రౌండింగ్, సభాస్థలి ఏర్పాట్లు, వాహనాలు పార్కింగు, బారికేట్లు, తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాన్నారు. శాఖలు వారీగా కేటాయించిన పనులు అంత్యంత బాధ్యతతో సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తి చెయ్యాలన్నారు ఏ రోజు చేసిన పనులను ఆ రోజు సాయంత్రానికి జిల్లా కలెక్టరు కార్యాలయానికి పూర్తి స్థాయి నివేదికలు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ .రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికార్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా ఆర్, బి శాఖ అధికారి బి లోకేశ్వర రావు, పురపాలక సంఘం కమీషనరు యం శ్యామల, మున్సిపల్ ఇంజనీరు పి త్రినాధ రావు, ఏసిపి పి గౌరు, మండల సర్వేయరు జి నాగబాబు, టౌన్ సర్వేయరు రామా భాయి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సహకార బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : కేంద్ర సహకార బ్యాంక్ అందిస్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కో-ఆపరేటివ్ సహకార కేంద్ర బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలపై కేంద్ర బ్యాంకు చైర్మన్, సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డు వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కళాజాత కోడూరు, చినపాలపర్రు గ్రామాల్లో రవితేజ కళాజాత సభ్యులు వీరయ్య బృందం ప్రజలను ఆకట్టుకునే విధంగా పాటలు, నాటికల రూపంలో ప్రదర్శించారు. మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణ సౌకర్యాల కోసం పొదుపు ఖాతా తెలిస్తే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. పీఎం జీవన్ జ్యోతి, పిఎం సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం, రూపే, డెబిట్ కార్డు వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య శ్రీనివాసరావు, కళాజాత సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షణ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కరప : గత మూడు నెలలుగా సమగ్ర శిక్షణ ఉద్యోగులకు వేతనాలు చెల్లించక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించి ఆదుకోవాలని సమగ్ర శిక్షణ ఉద్యోగులు సిఆర్పి పలక రాజు తెలిపారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వింత పత్రాన్ని ఎంఈఓ బులి కృష్ణవేణి, సెకండ్ ఎంఈఓ పి సత్యనారాయణకు అందించారు. రాష్ట్ర సమగ్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు కరప విద్యా వనరుల కేంద్రం నందు సమగ్ర శిక్ష ఉద్యోగులు మూకుమ్మడిగా సామూహిక సెలవును ప్రకటించుకున్నామని విజయవాడలో జరుగు ధర్నాకు సంఘీభావంగా మంగళవారం నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డికు, ఎస్‌పిడికి వినతులు పెట్టుకున్నప్పటికీ మా సమస్యలపై ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రతి నెల ఒకటో తారీఖునకు జీతాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సారా కుమారి, పి సత్యనారాయణ, సునీత, నాగలక్ష్మి, అనంతలక్ష్మి, సుజాత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాన్ని పారదర్శకంగా అంచనా చేయాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పంట నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు తెలియజేయవలసిన బాధ్యత వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పై ఉందని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి అన్నారు, మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారిని జోకా అమృత, తహసిల్దార్ కెవి మాధవ ఆధ్వర్యంలో పంట నష్టం సర్వే పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రాథమిక స్థాయిలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా పంట నష్టాన్ని అంచనా వేయాలన్నారు.

ఏపీ సీడ్స్ మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర తణుకు: ఎ.పి.సీడ్స్ నందు పని చేస్తున్న మహిళా కార్మికుల దినసరి కనీస వేతనం రూ.600లుగా నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన తణుకు ఎ.పి.సీడ్స్ కార్యాలయం నందు ఎ.పి.సీడ్స్ జిల్లా మేనేజర్ బి.శారదకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ ఎ.పి సీడ్స్ మహిళా కార్మికుల వేతన సవరణ జరిగి రెండేళ్ళు గడిచిందన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో ఇస్తున్న వేతనాలు సరిపోక కార్మికులు దుర్భర జీవనం సాగిస్తున్నారన్నారు. తక్షణమే కార్మికుల వేతనాలు పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజు వారీ కూలీ రూ.600లకు పెంపుదల చేయాలని భీమారావు కోరారు.ఎ.పి.సీడ్స్ మహిళా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సావారపు దేవి,పసుపులేటి దానమ్మ, వలవల అరుణ కుమారి, ఆరవల్లి దుర్గ పాల్గొన్నారు.

ఆయుధ కర్మాగారం వద్దంటూ తీర్మానం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : మండలంలోని వంకవారి గూడెం పంచాయతీలో నేవీ ఆయుధ కర్మాగారం ఏర్పాటుపై స్థానిక పంచాయతీ వద్ద గ్రామ సభ సర్పంచ్ కుంజా పార్వతి అధ్యక్షతన జరిగింది. గ్రామసభ పంచాయతీలోని వంకావారిగూడెం, దాట్లవారి గూడెం, చీమల వారిరీడెం తదితర గ్రామాల గిరిజన పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోయిన గిరిజనులకు నేటికీ భూమికి భూమి, ప్యాకేజీ ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని గిరిజనులు మండిపడ్డారు. ఆయుధ కర్మాగారం వస్తే ఉద్యోగాలు వస్తాయి అనేది, అభివృద్ధి అనేది ఉత్తి మాటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మడకం వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం నాయకులు తెల్లం దుర్గారావు, తెల్లం రామకృష్ణ, మడకం శేషారావు, మండల తహసిల్దార్ సుందర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి షేక్ ఖాజీ బాబు పాల్గొన్నారు.

బీకేఎం ట్రస్టు ఆర్థికసాయం

విశాలాంధ్ర- మండవల్లి: తుపాను వల్ల పండిన పంట నీటి పాలు కావటంతో మనస్థాపంతో మృతి చెందిన రైతు కుటుంబానికి బికెఎం చారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సాయం అందించారు. పెరికె గూడెం గ్రామంలో రైతు బోయిన జయరాజు ఇటీవలి మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బికెఎం ట్రస్టు అధినేత బికెఎం నాని, విజయలక్ష్మీలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.

మార్కెట్ చైర్మన్ వీర్రాజుకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- మండవల్లి: మార్కెట్ యార్డు చైర్మన్‌గా నియా మకమయిన మండవల్లి గ్రామ ప్రముఖుడు, వైసిపి నేత చేబోయిన వీర్రాజుకు అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. మండవల్లి గ్రామ సర్పంచ్ మెండాజాన్సి,వైసిపి నాయకులు మెండాసురేష్‌బాబు దంపతులు వీర్రాజు నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు.వీర్రాజు హయాంలో మార్కెట్‌యార్డు ద్వారా రైతులకు మరిన్నిసేవలు అందుతాయని ఆకాంక్షించారు.

పోలీస్ స్టేషన్లో డీఐజీ తనిఖీలు

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఐజి జివిజి అశోక్ కుమార్ మంగ ళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహిం చారు. రికార్డులు పరిశీలించారు. కేసుల పురోగతిని అడిగి తెలుసు కున్నారు. బాధ్యతాయుతంగా విధు లు నిర్వహించాలని. ఫ్రెండ్లీ పోలీస్‌గా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లా ఎస్‌పి యు.రవి ప్రకాష్, నరసాపురం ఇన్చార్జి డిఎస్ పి పైడేశ్వరరావు, పాలకొల్లు పట్టణ, రూరల్ సిఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలింది

-ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు

విశాలాంధ్ర -భీమవరం: డెల్టాలో ఇంతటి దారుణమైన డ్రైనేజీ వ్యవస్థను మునుపెన్నడూ చూడలేదని ఏఎంసీ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. భీమవరం రూరల్ కొమరాడ, అనాకోడేరుల్లో వరి పనలను పడవల్లో చేను ఒడ్డుకు తీసుకువస్తున్న రైతులతో వారి సమస్యలను సమస్యలు కోళ్ళ మంగళవారం అడిగి తెలుసుకున్నారు. కోళ్ళ మాట్లాడుతూ తుఫాన్ ముగిసి వారం దాటినా భీమవరం నియోజవర్గంలో వరి రైతుల పరిస్థితి దారుణంగా ఉందని డ్రెన్స్ ఎగదన్నుతున్నాయని పంటలు ఇంకా ముంపులోనే ఉన్నాయని పొలాలు నదులను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, బాధిత రైతులకు ఇప్పటి వరకు పైసా కూడా నష్ట పరిహారం అందలేదని, కేంద్ర బృందాలను రప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని కోళ్ళ ఆరోపించారు. పొలాల్లో పడవలు తిరగడం గతంలో ఎప్పుడూ చూడ లేదని నాలుగేళ్లుగా డ్రైన్లను పట్టించుకున్న నాథుడే లేడని కోళ్ల దుయ్య బట్టారు. ఎలా ఉన్న ధాన్యాన్ని అలాగే కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కోళ్ళ డిమాండ్ చేశారు

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -భీమవరం: ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల విద్యార్థులు బర్నాల సాయి, వెంపడ పవన్ బాక్సింగ్, రోప్ స్కిప్పింగ్ విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద స్వామి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, పి.డి. ఎస్.ధనుంజయ్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, అధ్యాపకులు పి.అమూల్యరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోర్టు క్యాలెండర్ ఎంతో ఉపయుక్తం

-ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: కోర్టు కేలండర్ న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, కక్షిదారులకు, పోలీసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు అన్నారు. ఐఎఎల్ రూపొందించిన రూపొందించిన 2024 కోర్టు కేలండర్‌ను మంగళవారం భీమవరం కోర్టు సముదాయంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కోర్టు సెలవులు, ఎంగేజ్మెంట్ తదితరాంశాలపై కేలండర్ అందరికి ఉపయుక్తంగా ఉంటుందని ప్రశంసించారు. కార్యక్రమంలో ఐఎఎల్ జిల్లా సమితి సభ్యులు వై.వి.ఆనంద్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పాకా రమేష్ పాల్గొన్నారు.

పుట్రేపు రోడ్డు నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం: పుట్రేపు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాను అని పోలవరం శాసన సభ్యుడు తెల్లం బాలరాజు అన్నారు. టి నరసాపురం పంచాయతీలోని గండిగూడెం, పుట్రేపు, ప్రకాష్ నగర్, రుద్ర కోట రాజు గూడెం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు. శిథిలమైన పుట్రేపు రోడ్డును వెంటనే పునరుద్ధరించాలని, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేసి నిర్మాణంలో వున్న గృహాలకు బిల్లులు మంజూరు చేయాలన్నారు.

శవ రాజకీయం తగదు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : దొమ్మేరు బొంతా మహేంద్ర మృతి పై రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి ని టార్గెట్ చేస్తు ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించటం అలవాటుగా మార్చుకున్నారని, ముఖ్యంగా టీడీపీ నాయకులు, మాజీ మంత్రి జవహర్ వ్యాఖ్యలు ఎస్సిలలో వర్గ విభేదాలు సృష్టించే విధంగా ఉన్నాయని నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు యాళ్ల బాబూరావు అన్నారు. తాళ్ళపూడి ఎంపిపి కార్యాలయం లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పలువురు దళిత నాయకులు తీవ్రంగా ఖండించారు. బొంతా మహేంద్ర మృతి అడ్డుపెట్టుకుని శవరాజకీయాలు చెయ్యటం తగదని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు, జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షులు గూడ విజయరాజు, వైకాపా జిల్లా కార్యదర్శి పిట్టా శ్రీను, గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, ఎంపీటీసీ గుంటి చిన్నబ్బాయి పాల్గొన్నారు.

సీ క్లాస్ లీజు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర పెరవలి : చాలా కాలంగా పరిష్కారం జరగని సమస్య ఇప్పుడు జరిగిందని యం యల్ ఏ శ్రీనివాస్ నాయుడు అన్నారు. మండలంలో గల కానూరు అగ్రహారం గ్రామంలో సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలను లబ్దిదారులకు మంగళవారం నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు అందచేశారు. ఆయన మాట్లాడుతూ 2013వ సంవత్సరం నుండి పరిష్కారం దొరకని సమస్యకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించా మన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే విధానానికి బదులుగా ఐదేళ్లకు రెన్యూల్ చేస్తూ పట్టాలు అందిస్తున్నారన్నారు.లంక భూముల్లో సాగు చేసే రైతులకు లీజు పట్టాలు రెన్యువల్ సమస్యను గత టీడీపీ ప్రభుత్వ పట్టించు కోలేదన్నారు. కానూరు అగ్రహారం గ్రామంలో లంక భూముల్లో వ్యవసాయం చేసుకునే 69 మంది రైతులకు ఈపట్టాలను మంజూరు చేయించామన్నారు. ఈనాలుగున్నర సంవత్సరాల్లో కానూరు అగ్రహారం గ్రామంలో సుమారుగా రూ.5.41 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయారు, అలాగే సంక్షేమ కార్యక్రమాలు నిమిత్తం సుమారుగా రూ.18.41 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేశా మన్నారు. ఈకార్యక్రమంలో పెరవలి మండల ఎంపీపీ, గ్రామ సర్పంచ్, రాష్ట్ర డైరెక్టర్,జిల్లా మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ నాయకులు కార్తకర్తలు పాల్గొన్నారు.

జనసేన ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర - కాకినాడ : జనసేన పార్టీ ద్వారానే దివ్యాంగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అలాగే దివ్యాంగుల అభివృద్ధికి అడ్డుగా ఉన్న నిబంధనలను ఎత్తివేయాలని జనసేన పార్టీ కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్తా శశిధర్ అన్నారు. కాకినాడలోని సిద్ధార్థ నగర్లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులతో కలిసి శశిధర్ విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఉన్న ఏటిమొగ ప్రాంతంలో సుమారు 200 మందికి పైగా దివ్యాంగులు ఉన్నారని వీరికి పథకాలు అందటం లేదన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు బడే కృష్ణ, దారపు శిరీష, బర్రె అప్పారావు, విశ్వనాథపల్లి గంగాధర్, బలసాడి ఆదినారాయణ, కర్రి ఆదినారాయణ, మనోహర్ గుప్తా, కర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కత్తిపూడిలో మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం కత్తిపూడిలో పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పదకొండవ మహా కుంభాభిషేకం నిర్వహించారు. విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మంచాల సత్యనారాయణ ఆధ్వర్యంలో 651 కలశాలతో 651 మంది ముత్తైదువులతో ఊరేగింపు నిర్వహించారు. గంగ, యమునా, సరస్వతి, బ్రహ్మపుత్ర, నర్మదా, కృష్ణ, గోదావరి సప్త నదుల జలాలతో 21 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మహా కుంభాభిషేకం అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు ర్యాలీ సుబ్రమణ్య కుమార్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైసీపీ టికెట్ ఇస్తే అమలాపురం నుంచి పోటీ

గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత కుంచె రమణారావు

విశాలాంధ్ర - అమలాపురం/ఉప్పలగుప్తం : అధిష్టానం ఆదేశిస్తే వైఎస్ఆర్‌సిపి తరుపున అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన గుడ్ సీడ్ ఫౌండేషన్ అధినేత వైసీపీ నాయకుడు కుంచే రమణారావు వెల్లడించారు మంగళవారం చల్లపల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రమణారావు మాట్లాడారు. 2009 నుండి తాను వైసీపీలో సాధారణ కార్యకర్తగా పనిచేస్తున్నానని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికవలన్నదే తన లక్ష్యముగా పనిచేశానని మరోసారి కూడా జగన్ ముఖ్యమంత్రి అవుతారని రమణారావు ధీమా వ్యక్తంచేశారు. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు.

లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - కాకినాడ : ఆడ శిశువు పట్ల వివక్షతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంతో పాటు డివిజన్ స్థాయిలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాకినాడ రెవెన్యూ డివిజన్ అధికారి ఇట్ల కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఇట్ల కిషోర్..వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు నాగాలాండ్ గవర్నర్ శ్రీలా గణేషన్

పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం: ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5,6,7 తేదీల్లో శ్రీ రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజ మహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు శ్రీ చైతన్య రాజులు తెలిపారు. 7 జనవరి 2024 మధ్యాహ్నం 2 గంటలకు జరిగే "ఆంధ్రమేవ జయతే " సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఆంధ్ర వ్మాయ వైజయంతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించి, సౌజన్యం అందించిన వదాన్యులను సత్కరిస్తారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

అంగన్‌వాడీ వర్కర్స్ నిరాహార దీక్షలు

విశాలాంధ్ర, ఆచంట: ఆచంటకచేరి సెంటర్లో అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపులో భాగంగా మంగళవారం నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్వాడీ కార్యకర్తలకు సిపిఎం మండల కమిటీ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు, సిపిఐ జిల్లా ఏరియా నాయకులు సంఘీభావం తెలిపారు.

అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - జీలుగు మిల్లి : మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 54 సెంటర్లను మూసివేసామని తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె నిర్వహిస్తామని అన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా చేయాలని అన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలన్నారు. గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. పాత బిల్లులు బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. . అంగన్వాడీలకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు. సుమారు 100 మంది అంగన్వాడీలు హెల్పర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు జ్యోతి. మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు. టీచర్స్ ఉర్ల నాగమణి. తెల్లం ఎస్తేరు. పూర్ణావతి అరుణ భూలక్ష్మి పాల్గొన్నారు.

14,15 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల దీక్ష

విశాలాంధ్ర, పెనుగొండ: ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని. ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, పని భారం తగ్గించాలని కోరుతూ ఈనెల 14,15 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా నిర్వహిస్తామని ఆశా వర్కర్ల లీడర్ కంకిపాటి లక్ష్మీ కుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం సిద్ధాంతం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ పావనికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశా లీడర్ లక్ష్మీ కుమారి మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనాలు అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. ఏ కారణం చేతైనా మరణించిన వర్కర్లకు రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ గా ఇవ్వాలని, మెడికల్ లీవ్స్ అమలు చేయాలని కోరారు. మరణించిన కుటుంబంలో అర్హులైన వారిని ఆశ వర్కర్ గా తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం , హెల్త్ సెక్రటరీల నియమాకాలలో ఆశాలకు వెయిటేజీ ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా ఆశా వర్కర్ల డిమాండ్స్ తో కూడిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనుగొండ మండల కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, ఆర్ వెంకటేష్ పాల్గొన్నారు.

23 మందికి కంటి ఆపరేషన్లు

విశాలాంధ్ర - పాలకొల్లు: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల సచివాలయం నుండి జెఏఎస్ కార్య క్రమంలో భాగంగా ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ లు చేసేందుటకు 23 మందిని ఎంపిక చేశారు. వీరిని మంగళవారం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ కు ఆపరేషన్ నిమిత్తం తరలించినట్లు లంకలకొడేరు పి.హెచ్.సి డాక్టర్ నవ్య జీవన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పిహెచ్ఎన్ ఎలిజిబెత్, హెల్త్ సూపర్వైజర్లు ఎస్.కె అమలేశ్వరరావు, డి కమల, ఉదయ్ చందర్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్ లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్ వాడీలు

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేటలో అంగన్వాడీలు కథం తొక్కారు. అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు జగ్గంపేట గోకవరం రోడ్డులో అంగన్వాడిలు మంగళవారం నిరసన చేశారు. వేతనాలు పెంచాలని, అంగన్ వాడీలను స్కూల్‌తో కలపడం ఆపాలని, గర్భిణీలకు, బాలింతలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని, మిని సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని తదితర డిమాండ్లతో ఈ నిరసన చేయడంతో అంగన్వాడిలతో ఆ రోడ్డు నిండిపోయింది. ఈ నిరసన చేస్తున్న శిబిరం వద్దకు నెహ్రు, టిడిపి నాయకులు చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రు మాట్లాడుతూ రేపు టిడిపి అధికారంలోకి వస్తే కనీస వేతనాలు కల్పిస్తామని, ప్రతి పక్షంలో ఉంటే కనీస వేతానాలు ఇచ్చే వరకు మీతోపాటు పోరాటం చేస్తామన్నారు. మీరు మూడు నెలలు ఓపికగా ఉంటె, వచ్చే టిడిపి ప్రభుత్వంలో న్యాయమైన డిమాండ్స్ పరిష్కరిస్తామన్నారు.

సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు

విశాలాంధ్ర - కరప : సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు చూస్తున్నమని జడ్పీటీసి వై సుబ్బారావు పేర్కొన్నారు. కరప మండలం ఉప్పలంక, గురజనాపల్లి గ్రామాలలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆ గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులు వివరించేందుకు మరోసారి జగన్ సీఎం కావాలనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షురాలు పెంకె శ్రీలక్ష్మీ సత్తిబాబు పాల్గొని ప్రసంగించారు. ఉప్పలంక సర్పంచ్ బొమ్మిడి నయోమి సతీష్, గురజనాపల్లి సర్పంచ్ శ్రీనివాసరావు ఈ కార్యక్రమాలకు అధ్యక్షత వహించి ప్రజలకు సంక్షేమ పథకాల అమలు తీరిన వివరించి ఆయా పంచాయతీల్లో డిస్ప్లే బోర్డులను ప్రదర్శించారు. పంచాయతీ విస్తరణ అధికారి ఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.